కరోనా కంటే డేంజర్ కాంగ్రెస్


దుగ్గొండి: దేశాయిపల్లిలో ఎడ్లబండి నడుపుతున్నపెద్ది సుదర్శన్‌రెడ్డి


నర్సంపేట రూరల్ : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

- బీఆర్‌ఎస్ నర్సంపేట అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి

దుగ్గొండి: తెలంగాణ రాష్ట్రంలో కరోనా వ్యాధికంటే కాంగ్రెస్ పార్టీ చాలా డేంజర్ అని ప్రజలు వారి మాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్‌ఎస్ నర్సంపేట అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కేశవాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం పూజలు చేసిన అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. లక్ష్మీపురం, బంధంపల్లి, దేశాయిపల్లి, గుడిమహేశ్వరం, జాఫర్‌పల్లి, స్వామిరావుపల్లి, మైసంపల్లి, గోపాలపురం, దుగ్గొండి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలు, బతుకమ్మలు, మంగళ హారతులతో స్వాగతం పలికారు.దేశాయిపల్లిలో రైతులు పెద్ద సంఖ్యలో ఎద్దుల బండ్లను తోలుకుని వచ్చి పెద్దిపై అభిమానాన్ని చాటుకున్నారు. పెద్ది స్వయంగా గ్రామంలో ఎద్దుల బండి నడుపుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి, ఎంపీపీ కాట్ల కోమలభద్రయ్య, సుకినె రాజేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

పెద్ది గెలుపునకు ముమ్మర ప్రచారం

ఖానాపురం: మండలవ్యాప్తంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపునకు ఎంపీపీ ప్రకాశ్‌రావు, మార్కెట్ క మిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకటనర్సయ్యల ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్నారు. అలాగే పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరారు.

చెన్నారావుపేట: బీఆర్‌ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల నాయకులు కొండవీటి ప్రదీప్‌కుమార్‌లో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్డిమాసి కిషోర్, యూత్ ప్రెసిడెంట్ సతీష్, గోవయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

అభివృద్ధి జరగాలంటే మద్దతు తెలపాలి

నెక్కొండ : పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం శుక్రవారం ఆ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలపాలన్నారు.

సంక్షేమ పథకాలతోనే సస్యశ్యామలం

నర్సంపేట రూరల్ : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో గ్రామాలు, పట్టణాలు సస్యశ్యామలంగా ఉన్నాయని మున్సిపాలిటి వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ శీలం రాంబాబులు అన్నారు. సర్వాపురంలో 4,16, 5 వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభాకర్‌రావు

నర్సంపేట రూరల్ : రైతులు పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించి చేసి మద్దతు ధర పొందాలని శ్రీరామ ధాన్య విత్తన ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార పరిమిత సంఘం అధ్యక్షుడు అర్శనపల్లి ప్రభాకర్ అన్నారు.మండలంలోని ముగ్ధుంపురంలోని సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయగా శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2203, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ. రూ. 2183లు ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు చల్లా మల్లారెడ్డి, సాంబయ్య, ఆదిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న పూజలు


అన్నదాన కార్యక్రమంలో దాతలు

నర్సంపేట : పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలోఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజలు శుక్రవారం 9వ రోజుకు చేరుకున్నాయి. స్వామివారికి అభిషేకాలు, నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పబ్బ శివదీప్తి, గట్టు మహేష్ బాబు, జీను అయ్యప్పస్వాములకు అన్నదానం చేశారు. చంద్రశేఖరం, దొడ్డ రవీందర్, శ్రీరాంతుశ్వరయ్య, కమలాకర్‌రెడ్డి, వేణుగోపాల్, శ్రీనివాస్, వేణు, రాజు, కార్తీక్, బాబురావు, వెంకటరాజ్యం, సత్తెమ్మ, కుమారస్వామి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా అజహర్



ఖానాపురం: మండల బీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మహ్మద్ అజహర్‌ను నియమించినట్లు మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకటనర్సయ్య తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సొంతగూటికి కిశోర్‌రావు

రాయపర్తి: మండలంలోని పెర్కవేడుకు చెందిన బోయినపల్లి కిశోర్‌రావు ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన ఆయన శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరగా మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు గులాబీ కండువాకప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్నాల తారశ్రీరాజబాబు, ఎంపీటీసీ బండి అనూషరాజబాబు, డైరెక్టర్ వెంకన్న, పెద్దకృష్ణారావు, అమ్జద్‌పాషా, కుమార్, అశోక్ పాల్గొన్నారు.

మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా


ఐనవోలు : గుర్రంపై స్వారీ చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్న అరూరి రమేశ్


మామునూరు : 44వ డివిజన్ అల్లీపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు

- ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దు
- ప్రాణం ఉన్నంత వరకు ల్యాండ్ పూలింగ్ రానివ్వను
- బీఆర్‌ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి అరూరి

ఐనవోలు : నియోజకవర్గ అభివృద్ధికి మూడోసారి అవకాశం ఇవ్వండి.. అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని బీఆర్‌ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి అరూరి రమేశ్ కోరారు. మండలంలోని రెడ్డిపాలెం, నందనం, కక్కిరాలపల్లి, పెరుమాండ్లగూడెం, పంథిని, పున్నేలు, ఐనవోలు గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా తెలంగాణలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నారని ఆరోపించారు. తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ల్యాండ్ పూలింగ్ చేయనివ్వనని హామీ ఇచ్చారు. బీజేపీ మోటర్లకు మీటర్లు పెడుతామని చెబుతున్నారని, రైతులు ఆలోచించి బీజేపీకి కర్రుకాల్చి వాతపెట్టాలని అన్నారు. అనంతరం గుర్రంపై స్వారీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, రైతు బంధు సమితి జిల్లా కో ఆర్డినేటర్ లలితాయాదవ్, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, ఎంపీపీ మార్నేని మధుమతి, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, మండల అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, బుర్ర రాజశేఖర్, రవీందర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులే మళ్లీ గెలిపిస్తాయి

వర్ధన్నపేట: నియోజకవర్గంలో గతంలో ఎవరు చేయలేని అభివృద్ధి ఎమ్మెల్యే అరూరి రమేష్ చేశారని ఆయన చేసిన అభివృద్ధి పనులే తిరిగి మూడోసారి ప్రజలు గెలిపిస్తారని ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కమ్మగోని స్వామిరాయుడు అన్నారు. బీఆర్‌ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కోసం పార్టీ నాయకులు,కార్యకర్తలు శుక్రవారం మండలంలోని బండౌతపురం, దమ్మన్నపేట, దివిటిపల్లి, రామవరం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తాము ఏ గ్రామానికి వెళ్లిన ఆ గ్రామాల ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారని తిరిగి మూడోసారి అరూరి భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాజేష్‌ఖన్నా, కుమారస్వామి, వెంకట్‌రెడ్డి, మునిగాల సృజన రాములు, లత, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అరూరి హ్యాట్రిక్ గ్యారంటీ

వరంగల్: వర్ధన్నపేట ఎమ్మెల్యేగా అరూరి రమేశ్ హ్యాట్రిక్ సాధించడం గ్యారంటీ అని స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన అన్నారు. ఎస్ఆర్ నగర్ గ్రామశాఖ అధ్యక్షుడు పసులాది మల్లయ్య ఆధ్వర్యంలో డివిజన్‌లో శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ముడుసు నరసింహ, నాయకులు సారయ్య, కేతిరి రాజశేఖర్, స్టాలిన్, ఆసిఫ్, సత్యం, ప్రభాకర్, రమేష్, షంషు, అశోక్, సరోజన, సరిత పాల్గొన్నారు.


వరంగల్ : ప్రచారం చేస్తున్న నాయకులు

44వ డివిజన అల్లీపురంలో ఇంటింటి ప్రచారం

మామునూరు: ఖిలా వరంగల్ మండలం 44వ డివిజన్ అల్లీపురం గ్రామంలో బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పోతుగంటి రాజశేఖర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి అరూరి రమేష్‌ను గెలిపించాలని కోరారు. బుస్సా వెంకన్న, ముప్ప సతీష్, లక్క రాజు, శీలం సాంబయ్య, అమరవాది ఉదయ్, ముప్ప అశోక్, నర్సయ్య, సింగారం చిరంజీవి, రాకేష్, భీమలింగం, బైరి యశోద, కట్కూరి అరుణ, బైరి రజిత, పోతుగంటి రజిత, ఆకుతోట లావణ్య, సమ్మక్క, గాదె నిర్మల, శ్రీలేఖ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి పరుగులు


నడికూడ : మండల కేంద్రంలో ప్రచారంలో మాట్లాడుతున్న ధర్మారెడ్డి


గీసుకొండ : బీఆర్‌ఎస్‌లో చేరుతున్న గంగదేవిపల్లి వాసులు

- కాంగ్రెస్, బీజేపీని నమ్మొద్దు
- అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గేది లేదు
- ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి
- పరకాల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి 'చల్లా'

నడికూడ: బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి పరుగులు పెడుతుందని పరకాల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని నర్సక్కపల్లి, చౌటుపర్తి, ముస్త్యాలపల్లి, కౌకొండ, సర్వపూర్ గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పరిపాలన కొనసాగిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలన్నారు. బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. నర్సక్కపల్లి గ్రామానికి చెందిన కే.యూ జాక్ చైర్మన్ తిరుపతి యాదవ్ బీఆర్‌ఎస్‌లో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

గీసుకొండ: మండలంలోని గంగదేవిపల్లికి చెందిన పలువురు నాయకులు శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి పరకాల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ముస్కు రమేష్, గోనె జయపాల్, రాజు, సతీష్, అయిలయ్య, పెద్దమల్లేశం ఉన్నారు.

దామెర : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. పరకాల బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అభివృద్ధి విషయంతో వెనక్కి తగ్గేదిలేదని స్పష్టం చేశారు. మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఉన్నారు.


దామెర : బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు

నాపై పోటీకి అభ్యర్థులే లేరు


తిర్మలాయపల్లి ప్రచారంలో పాల్గొన్న ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు


మాట్లాడుతున్న అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు

- అమెరికా నుంచి టూరిస్టులను తెచ్చిపెట్టిండ్లు
- ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు
- బీఆర్‌ఎస్ పాలకుర్తి అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి: 'నాపై పోటీకి అభ్యర్థులే కరువయ్యారు.. అమెరికా నుంచి టూరిస్టులను తీసుకువచ్చి కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టిండ్లు' అని రాష్ట్ర మంత్రి, బీఆర్‌ఎస్ పాలకుర్తి అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని తిర్మలాయపల్లి, రాయపర్తి, గన్నారం, కొండూరు, బురహాన్‌పల్లి, కాట్రపల్లి, మొరిపిరాల, కిష్టాపురం, మహబూబ్‌నగర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలినడకన ప్రజలను పలకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో మళ్లీ రాబోయేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, సీఎం కేసీఆర్ అని తేల్చిచెప్పారు. తాను 60 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. సేవ చేశానే తప్ప అవినీతి పేరు తెచ్చుకోలేదు.. దయాకర్‌రావు హామీ ఇచ్చాడంటే చేస్తాడనే నమ్మకం ప్రజలకు ఉందన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినవన్నీ చేశాను.. కొత్తగా చేర్చిన హామీల ప్రకారం ప్రతి గ్రామంలో వంద డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తా.. పదివేల మంది మహిళలకు కుట్టుశిక్షణ ఇప్పించి సంగెం టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగ అవకాశం కల్పిస్తా.. తిర్మలాయపల్లి, తొర్రూరులో ఆయిల్‌పాం మిల్లు పెట్టిస్తున్నాను.. అందులో వెయ్యిమందికిపైగా ఉపాధి లభిస్తుందని చెప్పారు. గ్రామాలను, ఆలయాలను అభివృద్ధి చేశాను.. కొడకండ్లలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేయించాను.. గ్రామాల్లో ఉన్న కోతులను పట్టించి ఏటూరునాగారం అడవుల్లో వదలడమే కాకుండా అక్కడ కోతులకోసం పండ్ల మొక్కలను నాటించానని వివరించారు. ఆదరించి గెలిపిస్తే మీముందుకు వచ్చి మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు, బీఆర్‌ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు, మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, పార్టీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పూస మధు, వనజారాణి, ఎండీ.నయీం, గబ్బెట బాబు, సర్పంచ్, ఎంపీటీసీలు గారె నర్సయ్య, గజవెల్లి అనంత, రాధిక, ఐత రాంచందర్, కర్ర సరితరవీందర్‌రెడ్డి, కుక్కల భాస్కర్, గాదె హేమలత పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం మద్దతు

కొడకండ్ల: బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మండల పద్మశాలి సంఘం మద్దతు తెలిపింది. అధ్యక్షుడు పసునూరి మధుసూదన్ ఆధ్వర్యంలో శుక్రవారం కులస్తులు మంత్రిని కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

సొంత గూటికి చేరిన కార్యకర్తలు

పాలకుర్తి : మండలం నుంచి కాంగ్రెస్‌లో చేరిన పలువురు కార్యకర్తలు కళాకారుడు చిరుపాటి ఎల్లస్వామి, రాజు మరో 20 మంది తిరిగి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ మేరకు శుక్రవారం వారిని మంత్రి దయాకర్‌రావు సతీమణి, ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదేవి స్వాగతించి కండువాలు కప్పారు. పాలకుర్తి వార్డు సభ్యుడు వీరమనేని హన్మంతరావు, ముదిరాజ్ సంఘం నాయకుడు మామిండ్ల శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మసీదులో ప్రత్యేక ప్రార్థనలు

దేవరుప్పుల : పాలకుర్తి అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు విజయం సాధించాలని కోరుతూ.. కామారెడ్డిగూడెం మసీదులో శుక్రవారం ముస్లింలు మతగురువు ఇనాయత్ రసూల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మైనార్టీ నాయకులు ఖాసీం, జాకీర్, ఖలీల్, షబ్బీర్, మీరాన్, అర్జుమాన్, మౌలానా, పాషా, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.


కొడకండ్ల : దయాకర్‌రావుకు మద్దతు తెలిపిన పద్మశాలీలు


రాయపర్తి : ఎన్నికల ప్రచార ర్యాలీలో డోలు వాయిస్తున్న ఎర్రబెల్లి

ఓటు ఉంది.. ఆసరా కల్పించండి


ఓటరు స్లిప్పును చూపిస్తున్న శోభ

చెన్నారావుపేట : తనను ఆదుకోవాలని మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన అనుమాండ్ల శోభ వేడుకుంటోంది. శుక్రవారం ఆమె మాట్లాడుతూ తన భర్త అనుమాండ్ల వీరస్వామితో కలిసి గ్రామంలో ఇల్లు అద్దెకు తీసుకుని జీవించామని, భర్తకు కుష్టు వ్యాధి రావడంతో ఇల్లు ఖాళీ చేయించారని ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో చెట్టు కింద నివాసం ఉండగా పత్రికల్లో వచ్చిన కథనాలతో జిల్లా అధికారులు సహృదయ అనాథ వృద్ధాశ్రమానికి పంపించి ఆశ్రయం కల్పించారని పేర్కొన్నారు. రెండు సంవత్సరాల క్రితం భర్త వీరస్వామి మరణించాడు. దిక్కుతోచని స్థితిలో మనోవేదనతో కొన్ని రోజులు ఆశ్రమంలో ఉండి స్వ గ్రామానికి వచ్చానని తెలిపింది. గ్రామంలో తెలిసిన వారి ఇళ్లల్లో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని చెప్పింది. తనకు కుటుంబ సభ్యులు, బంధువులు లేరని, గ్రామంలో మరణించే వరకు నివాసం కల్పించాలని వేడుకుంటోంది. ఓటు ఉన్నా ఇల్లు, పింఛన్, రేషన్ కార్డు లేదని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు ఇల్లు మంజూరు చేయాలని కోరుతోంది.

ఆలోచించి ఓటేయండి

చెన్నారావుపేట: ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజాస్వామ్యయుతంగా ఓ టు ను విని యోగించుకోవాలని మండలంలోని ఉప్పరపల్లి గ్రామ యువజన సమాఖ్య నాయకులు పరికి మధుకర్ అన్నారు. ఈ మేరకు ఆలోచించి ఓటు వేయండి అనే నినాదంతో కరపత్రాలు అచ్చు వే యించి ఉప్పరపల్లిలో శుక్రవారం ఇంటింటికి పంచారు. ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా ఓటు వేయాలన్నారు. సాధించి తెచ్చుకున్న తెలంగాణలో పేద మధ్యతరగతి,విద్యార్థి, నిరుద్యోగులకు అన్యా యం జరిగిందన్నారు. కార్యక్రమంలో యువజన సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

చిరుజల్లులకే చిత్తడవుతున్న రోడ్లు


సీసీ రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

సంగెం: కొద్దిపాటి చిరుజల్లులకే రోడ్లు పూర్తి చిత్తడిగా మారుతున్నాయి.స్థానిక బస్టాండ్ ప్రధాన కూడలిలో సీసీ రోడ్డు సమానంగా లేకపోవడంతో నీరు వెళ్లే దారిలేక నడిరోడ్డుపై నీరు నిల్వ ఉంటున్నది. దీంతో నిత్యం వేలాది మంది తిరిగే ప్రధాన కూడలి కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజులుగా వర్షం నీరు నిలువ ఉండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు స్పందించి సీసీ రోడ్డుపై నీరు నిలువ ఉండకుండా చూడాలని పలువురు వేడుకుంటున్నారు.

వైభవంగా తులసీధాత్రినారాయణ కల్యాణం

హన్మకొండ కల్చరల్ : చారిత్రక రుద్రేశ్వరస్వామివారి వేయిస్తంభాల దేవాలయంలో క్షీరాబ్ది ద్వాదశిని పురస్కరించుకుని శుక్రవారం తులసీ, ధాత్రినారాయణ కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో అర్చకులు ఉదయం నుంచి ప్రాతఃకాల పూజలు, నిత్యాహ్నికం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసూక్తమంత్రపఠనంతో స్వామివారిని 51కిలోల పెరుగన్నంతో హరిహరలుగా అలంకరించారు. మహానివేదన జరిపి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్‌లోని సీతారామచంద్ర స్వామి దేవాలయంలో తులసీ – ధాత్రి నారాయణ స్వామి కల్యాణం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం సాయంత్రం ఆలయ ప్రధాన పూజారి వెంకటేశ్వర్లు చార్యుల, ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఉసిరి, తులసి కల్యాణం జరిపించారు.